## రిపోర్టర్లు కావలెను

అత్యంత వేగవంతంగా.. ఎప్పటికప్పుడు.. అందరికంటే ముందుగా వార్తలు అందించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక



పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు క్విక్ టుడే నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026



| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 98 | గురువారం | 01-01- 2025 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 98 | Thursday | 01-01- 2025 | Price: ₹3/- | Pages: 8 |




# ఎరువు.. కరువు

## యూరియా కోసం మళ్లీ రైతుల నరకయాతన

**రైతులకు మళ్లీ మొదలైన కష్టాలు**

**ఎముకలు కొరికే చలిలో రాత్రి నుంచే క్యూ**

వరంగల్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):

యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు

మిగతా 2లో



# దుష్ప్రచారం

## రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధిగా యూరియా నిల్వలు

**రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు**

**రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా**

**ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు**

**యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు**

**యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం**

**యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ**



హైదరాబాద్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల

మిగతా 2లో

## కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

సిరిసిల్ల, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన





## న్యూఇయర్ వేడుకల్లో సీఎం రేవంత్

హైదరాబాద్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్)

బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్ లో నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, అసోసియేషన్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## హామీలు నెరవేర్చండి

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్**

**మానకొండూరులో ఉద్యమకారులతో నిరసన ప్రదర్శన**

కరీంనగర్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):

తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, పింఛను, 250 గజాల స్థలం ఇస్తామని హామీలు ఇచ్చి నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలో ఆమె నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులకు నివాస స్థలాలు ఇచ్చేవరకు తమ పోరాటం

మిగతా 2లో

## యూట్యూబర్ అన్వేష్‌పై కేసు

**హైదరాబాద్, ఖమ్మంలో కేసులు నమోదు**

హైదరాబాద్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):

యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం

మిగతా 2లో



## కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు


**డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు**

హైదరాబాద్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):



ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్

మిగతా 2లో



## ప్రళయ్ సక్సెస్

**విజయవంతమైన రెండు క్షిపణులు**

చాందీపూర్, డిసెంబర్31:

అత్యాధునిక టెక్నాలజీతో డీఆర్‌డీఓ రూపొందించిన రెండు ప్రళయ్ క్షిపణుల టెస్ట్ ఫైర్ విజయవంతమైనట్టు రక్షణ శాఖ బుధవారంనాడు తెలిపింది. ఒడిశా చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఉదయం 10.30 గంటలకు ఈ మిసైళ్లను ప్రయోగించారు. ఒకే లాంఛర్

మిగతా 2లో



## హైదరాబాద్ నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యం

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్**

హైదరాబాద్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):

పరిశుభ్రతలో హైదరాబాద్ మహానగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో పని చేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
గురువారం 01 జనవరి 2026
quicktodaynews.com


తరువాయి పేజీ..



## యూట్యూబర్ అన్వేష్‌పై కేసు

చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడిరచారు.

## కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

అనే వ్యక్తి ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడిరచారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హై పబ్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడిరచారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

## దుష్ప్రచారం

మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడిరచారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. యాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడిరచారు.

## హైదరాబాద్ నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యం

ఆరో ర్యాంకు సాధించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు పరిధి విస్తరించిన క్రమంలో 300 వార్డుల నుంచి రోజుకు 9 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు. చెత్త నిర్వహణకు కొత్త డంపింగ్ యార్డుల కోసం భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తామని వివరించారు. గ్రేటర్‌లో పారిశుద్ధ్యం సహా వివిధ అభివృద్ధి పనులు, పరిపాలన అంశాలపై సమగ్ర వివరాలు వెల్లడిరచిన ఆర్వీ కర్ణన్.... వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. అందులో లక్ష మంది.. కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నట్టు గుర్తించామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్ను నేరుగా జీహెచ్‌ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. నగరంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపర్చేందుకు పెండిరగ్ లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని, హెచ్ సీటీ ప్రాజెక్టు కింద చేపట్టిన 32 ప్రాజెక్టులకు త్వరలోనే ప్రారంభిస్తామని ఆర్వీ కర్ణన్ ప్రకటించారు.

# ఎరువు.. కరువు



కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.

# హామీలు నెరవేర్చండి

ఆగదని కవిత తెలిపారు. పార్టీ నుంచి బయటకు వచ్చిత తర్వాత కవిత మరింత దూకుడు పెంచారు. ప్రజల్లో తిరగాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని నిర్ణయించారు. అందుకే 'జనం బాట' పేరుతో పర్యటన ప్రారంభించి పలు జిల్లాలో పర్యటిస్తున్నారు. అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే బీఆర్‌ఎస్‌పై విమర్శలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ రైతులు, మహిళలు, యువతతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు కవితపై బీఆర్‌ఎస్ పార్టీ నేతల విమర్శలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై కవిత స్పష్టమైన ప్రకటన చేయలేదు. మొత్తానికి 2025 సంవత్సరంలో బీఆర్‌ఎస్‌కు కవిత పెద్ద షాక్ ఇచ్చిందనే చెప్పుకోవచ్చు.








## ప్రళయ్ సక్సెస్

నుంచి వరుసగా వీటిని ప్రయోగించినట్టు రక్షణ శాఖ తెలిపింది. రక్షణ శాఖకు చెందిన పరిశోధన, అభివృద్ధి సంస్థ ఈ క్షిపణని అభివృద్ధి చేసింది. ఆపరేషనల్ కండిషన్ల కింద యూజర్ ఎవల్యూషన్ ట్రయిల్స్‌లో భాగంగా ప్రళయ్ క్షిపణులను ప్రయోగించినట్టు డీఆర్‌డీఓ ఓ ప్రకటనలో తెలిపింది. రెండు క్షిపణలు నిర్దేశిత మార్గంలో వెళ్లి లక్ష్యాలను చేరుకున్నట్టు పేర్కొంది. తుది దశ వెరిఫికేషన్ కూడా విజయవంతమైందని చెప్పింది.

## సిందూర్‌తో దెబ్బతీసినా వెనక్కి తగ్గం: లష్కరే నేత

**లాహోర్, డిసెంబర్31:**

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, పాక్ సైన్యంపై విరుచుకుపడిరది. పీఓకే, పాకిస్తాన్‌లోని ఇతర భాగాల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాద స్థావరాలు, వాటి ప్రధాన కార్యాలయాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో వందలాది మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, భారత్ తమ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేసిందని లష్కరేతోయిబా(ఎల్ఇటి) అగ్ర నాయకుడు అంగీకరించాడు. అయినప్పటికీ, భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరింపులకు పాల్పడ్డాడు. లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్ సహాయకుడు, ఆ సంస్థ డిప్యూటీ చీఫ్, పహల్గామ్ దాడి సూత్రధారి అయిన సైఫుల్లా కసూరి భారత దాడులను ఒప్పుకున్నారు. పాక్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో కసూరీ ఈ వ్యాఖ్యలు చేశాడు. విద్వేషపూరిత ప్రసంగంలో.. 'మేము మా కాశ్మీర్ మిషన్ నుంచి ఎప్పటికీ వెనక్కి తగ్గము' అంటూ వ్యాఖ్యలు చేశారు. కాశ్మీర్, అమృత్సర్, హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, జునాగఢ్, మునావదర్‌లోని కొన్ని ప్రాంతాలు, హైదరాబాద్ దక్కన్, బెంగాల్ వంటి పాకిస్తాన్ ప్రాంతాలను తీసుకున్నారని అన్నాడు.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

### పెండింగ్ బిల్లుల కోసం రూ.713 కోట్లు విడుదల

**హైదరాబాద్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):**

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండిరగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

## ఇంటర్ మ్యాథ్స్‌లో ఇంటర్నల్స్

### వచ్చే ఏడాది నుంచి అమలుకు బోర్డు కసరత్తు

**హైదరాబాద్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):**

ఇంటర్మీడియెట్ మ్యాథమెటిక్స్ పరీక్షల విధానం, సిలబస్ లో ఇంటర్ బోర్డు భారీ మార్పులు చేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కొత్త లెక్క'లను అమలు చేయబోతోంది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఇది మారనుంది. సీబీఎస్ఈ తరహాలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి థియరీ పరీక్షను 60 మార్కులకు కుదించనున్నారు. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్' కు కేటాయించనున్నారు. అంటే కాలేజీల చేతిలో ఈ 15 మార్కులు ఉండనున్నాయి. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్?లో మార్కులు వేస్తారు. దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

గురువారం 01 జనవరి 2026 quicktodaynews.com



## జనగామ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### డాక్టర్ అభిలాష్ సి ఎస్

**జనగామ, డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్):**



జనగామ జిల్లా ప్రజలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు జనగామ జిల్లా ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అందరి జీవితాల్లో ఆర్థికంగా ఎదిగి సమాజాభివ ృద్ధి జరిగి ప్రజల సుఖశాంతులతో ఉండాలని మనసూర్తిగా కోరుకుంటూ మీ అందరికీ మరొకసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ డాక్టర్ అభిలాష్ సి ఎస్

## ఇకనుంచి జనగామ బతుకమ్మ కుంట

### - చిల్డ్రన్ పార్క్ ప్రవేశానికి డబ్బులు కట్టాలి




**జనగామ, డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ పట్టణంలో బతుకమ్మ కుంట అభివ ృద్ధి పనులు పూర్తి కావచ్చాయి, జనవరి 1 నుండి ప్రజలకు అందుబాటులో ఉండబోతింది, అయితే బతుకమ్మ కుంట పరిశుభ్రముగా ఉంచుటకై మరియు నిర్వహణకై కొన్ని నిబంధనలు మునిసిపల్ శాఖ నిర?యించింది, ఉదయం 6-00 గంటల నుండి 8-00 గంటల వరకు మరియు సాయంత్రం 5-00 గంటల నుండి 6-00 గంటల వరకు అందరిని ఉచితంగా అనుమతి ఉంటుందని తదుపరి వేళల్లో బతుకమ్మ కుంటకు అనుమతికి ఒక్కరికి రూ 5/- చొప్పున చెల్లించాలని, చిల్డ్రన్స్ పార్క్ యందు ప్రవేశం కొరకు ఒక్కరికి రూ 10/- చొప్పున చెల్లించవలసి ఉంటుందని నెలసరి కార్డు కొరకై రూ.100/- చొప్పున చెల్లించి అనుమతి పొందగలరని మునిసిపల్ శాఖ ఓ ప్రకటన లో తెలిపింది, అలాగే ప్రతి రోజు రాత్రి 8-00 గంటలకు బతుకమ్మ కుంట లోకి ప్రవేశం ఉండబోదని తెలిపారు,ఈ విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే పట్టణ ప్రజలు మునిసిపల్ కమిషనర్ ను సంప్రదించాలని కోరారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న

### జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు మద్దెల కార్తీక్

**జనగామ, డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్):**



కొత్త సంవత్సరం అంటే మనల్ని మరింత మెరుగుపరుచుకోవడానికి లభించిన ఒక గొప్ప అవకాశం నూతన సంవత్సరం మీ జీవితంలో ఓ అందమైన జ్ఞాపకంగా మిగిలిపోవాలని కోరుకుంటూ నూతన సంవత్సరంలో మీరు తలపెట్టిన ప్రతి పని విజయం సాధించాలని కోరుకుంటూ,ఈ సంవత్సరంలో మీకు మంచి జరగాలని జీవితంలో ఎదురయ్యే కష్టాలను తొలగిపోయి అంతా మంచి జరగాలని కోరుకుంటూ నిండు మనసుతో ఈ కొత్త సంవత్సరంలో అందరితో సుఖసంతోషాలను పంచుకొని సరికొత్త ఉత్తేజం సొంతం చేసుకోని ఎన్నో ఆశలను మోసుకొస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముందుగా మీకు మీ కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు మద్దెల కార్తీక్

## వైయస్సార్ కాలనీ వాసులను సందర్శించిన బకరం జనార్ధన్

**నార్కట్ పల్లి, డిసెంబర్ 31 ( క్విక్ టుడే న్యూస్):**

మండల కేంద్రంలోని వైయస్సార్ కాలనీ లో ఉన్న, రేపల్లె శీను దేశ గురువు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, జంగాల బర్రె చిన్న లింగమ్మ భర్త చిన్న వెంకన్న గుడిసె కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. వారి కుటుంబ సభ్యులను బకరం జనార్ధన్ ఆరో వార్డు సభ్యులు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రాక్ష భాస్కర్, బండారు చందు, పాల పరుశురామ్, మంద శంకర్, మంద స్వామి, లింగాల దేవేందర్, నవీన్, పందుల రాకేష్, మద్దెల మధు పాల్గొన్నారు.



## మణుగూరులో విస్తృతంగా పర్యటించిన ఐటీడీఏ పీవో

### బాగా చదువుకొని తల్లితండ్రుల పేరు నిలపాలి. పిఓ రాహుల్.





**పినపాక ఆర్ సీ డిసెంబర్ 31, క్విక్ టు డే న్యూస్..**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉత్తమ గ్రేడ్లు సాధించి మీ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాఠశాలకు మరియు మీ గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ భద్రాచలం అదనపు పౌర సంబంధాల అధికారి ద్వారా వెలువడిన ఒక ప్రకటన తెలిపారు.విద్యార్థినీలకు సూచించారు. బుధవారం నాడు మణుగూరు మండలంలో ఆయన విస్త ృతంగా పర్యటించి గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఉన్నత పాఠశాల మరియు తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి, ప్రైమరీ, పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా తరగతి గదిలో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాల గురించి ప్రైమరీ విద్యార్థినిలతో బోర్డుపై వ్రాయించి వారికి పలు సూచనలు చేసిన అనంతరం పదవతరగతి విద్య విద్యార్థినిలతో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు అనేవి మీ జీవితానికి ఎంతో ముఖ్యమైనవని, అందుకు విద్యార్థినిలు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని అర్థం చేసుకొని మరల మననం చేసుకుంటూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని,మీచదువుతోపాటు భవిష్యత్తులో మీరు ఏమి కావాలని మనసులో ఒక గోల్ ఎంచుకుని కెరీర్ గైడెన్స్ సంబంధించిన అంశాలపై ద ృష్టి సారించి ఇప్పటినుండే ప్రిపేర్ కావాలని అన్నారు. గత సంవత్సరం ఈ పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థినిలు99%గ్రేడ్ సాధించారని,ఈ సంవత్సరం 100% గ్రేడ్ వచ్చేలా విద్యార్థినిలు కంకణం కట్టుకోవాలని అన్నారు. సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థినిలు ఏ సబ్జెక్టులు అయితే వెనుకబడి ఉన్నారో వారిపై ప్రత్యేక ద ృష్టి సారించి అదనపు పీరియడ్లు తీసుకొని పరీక్షలు నాటికి వారు పూర్తిస్థాయిలో ప్రతి సబ్జెక్టుపై భయం లేకుండా పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు.అనంతరం పాఠశాలలో మెన్స్ పార్క్ కంప్యూటర్ లో పిల్లలు పదాలకు సంబంధించిన మ్యాపింగ్ ఎలా చేస్తున్నారో పరిశీలించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేసి మార్చి 31 నాటికి పూర్తిగా అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ కు ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ లిస్ట్ కు సంబంధించిన అంశాలను పరిశీలించి ఓటర్ లిస్టులో ఫ్యామిలీ మెంబర్స్ మ్యాడింగ్ మరియు మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి కుటుంబంలోని సభ్యుల అందరి పేర్లు సక్రమంగా నమోదు చేయాలని తాసిల్దార్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మహాలక్ష్మి, మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్ మరియు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా చంద్రశేఖర్ బాధ్యతల స్వీకారం





**నల్గొండ డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్)**

నల్లగొండ జిల్లా కలెక్టర్ గా చంద్రశేఖర్ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చే స్తున్న అభివ ృద్ధి, సంక్షేమ పథకాల ను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు క ృషి చేస్తానని నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి .చంద్రశేఖ ర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవా రం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు .అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జి ల్లా కలెక్టర్ గా పదవీ బా ధ్యతలు స్వీకరించిన తాను అభివ ృద్ధి, సంక్షే మ పథకాలను అర్హులై న లబ్ధిదారులందరికీ అందించేందుకు క ృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఆ యన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .నూతన జిల్లా కలెక్టర్ గా పదవీ బా ధ్యతలు స్వీక రించిన బి. చంద్ర శేఖర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నా రాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీ నివాస్, స్థానిక సం స్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, నల్ల గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షప తి, డిసిసి బ్యాంక్ సీ ఈవో శంకర్ నాయక్, కలెక్టర్ కా ర్యాలయ ఏవో మోతిలాల్, నల్గొండ తహసీల్దార్ పరుశురాం, ఈ- జిల్లా మేనేజర్ దుర్గా రావు, కలెక్టర్ కా ర్యాలయ విభాగాల అధిపతులు, జిల్లా కలె క్టర్ సీసీలు ప్రసాద్, కరు ణాకర్ రెడ్డి, పలువురు మీడియా ప్రతినిధు లు, తదితరులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి స్వాగ తం పలికారు.

## యాప్‌తో రైతులకు యూరియా ఇబ్బందులు

**వేములపల్లి, డిసెంబర్ 31(క్విక్ టుడే న్యూస్)**

రైతులు యూరియా కొరకు కొత్తగా యాప్ బుకింగ్ చేయాలని తీసుకొచ్చారు దీనివల్ల రైతులు యాప్ తో బుకింగ్ చేయడం తెలియక యూరియా ఎక్కడో ఉన్నట్టు చూపిస్తుంది దీనివలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు కౌలు రైతులు పాసుబుక్కు లేక పట్టాదారు దూర ప్రాంతంలో ఉండి పాసుబుక్కులు ఇవ్వకపోవడం వలన యూరియా దొరకక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు దాదాపు 40 శాతం మంది కవులు రైతులు ఉన్నారు వరి పొలాలు నాట్లు వేసి 20 రోజులు కావిస్తున్న యాప్ తో బుకింగ్ చేయరాక యూరియా దొరకక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు సంబంధిత మంత్రిగారు యూరియా అందుబాటులో ఉందని చెప్తున్నారు. రైతుల ఇబ్బందులు తొలగించాలంటే వెంటనే యాప్ ను తొలగించి ఏ సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు గతంలో లాగే అగ్రికల్చర్ ఆఫీసర్లతోటి ఇప్పించాలని ఈరోజు వేములపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరినారు లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామిరెడ్డి సిపిఎం మండల నాయకులు కోడిరెక్క వెంకన్న పెంటమల్ల సుకన్య రాములు తదితరులు పాల్గొన్నారు



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ, డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ పట్టణంలో ప్రముఖ లక్ష్మి శ్రీనివాస ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు యాజమాన్యం శ్రీ వేములూరి రాజేంద్రప్రసాద్ తమ కస్టమర్ల మరియు కార్పెంటర్ మిత్రుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది దీనితోపాటు జనగామ పట్టణంలో నూతన గ ృహ నిర్మాణాలకు ప్లైవుడ్ మరియు హార్డ్వేర్ సామాన్లు హోల్సేల్ అండ్ రిటైల్ ధరలకు నాణ్యమైన మెటీరియల్ అందిస్తానని తెలపడం జరిగింది కావున జనగామ జిల్లాలోని అన్ని మండలాల కార్పెంటర్ మిత్రులు మరియు నూతన గ ృహ నిర్మాణ యజమానులు తమ దగ్గర వస్తువులను కొనుగోలు చేయవలసిందిగా కోరుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు. నరసింహ చారి, దీగోజు సాంబాచారి, బత్తోజు. సిద్ది రాములు, చెల్లోజు.నవీన్ కుమార్, కాసోజు సంతోష్, సుత్తోజు వీరాచారి, ముమ్మాడి గణేష్, సిద్దోజు రమేష్, బత్తోజు వీరచారి, మాజోజు సత్యనారాయణ, పడకంటి శ్రీరాములు, మందోజు నరసింహ చారి మొదలగు వారు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఆందోళనకరంగా డ్రగ్స్ ఆన్‌లైన్ మోసాలు!

మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో క ృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది. లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోద్కె 4.78 శాతం వ ృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడిరచింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురద ృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడిరచారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

# కొత్త సంవత్సరంలో కేబినేట్ భేటీ

### జనవరి 8న మంత్రివర్గ సమావేశం

### కీలక అంశాలపై చర్చించే అవకాశం

**అమరావతి, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):**
కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిరీ?త గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర?యాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం ద ృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సవిరీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివ ృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర?యాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర?యం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత బాబుదే: దేవినేని

**విజయవాడ, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):**
కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోం దని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన విరీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివ ృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.



పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులతో పాటూ రూ.1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటయయ్యాయని గుర్తుచేశారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. అలాగే విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని దేవినేని పేర్కొన్నారు.

# అసలు దుర్యోధన, దుశ్శాన మమతాయే

### మండిపడ్డ బిజెపి నేత సంబిత్ పాత్ర

**కోల్‌కతా, డిసెంబర్31:**
కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడిరది. దేశ హెూం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివరి?ంచింది. ఎన్నికల సన్నాహకాలను సవిరీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హెూం మంత్రిని టీఎంసీ అధినేత్రి బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కానారేన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం విరీ అద ృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విరీరు బెదిరించినది ఆమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను త ృణమూల్‌కు అప్పగించి ఓటమిపాల్కెనా ఈసారి మాత్రం బీజేపీ మూడిరట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హెూం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు. బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల




సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. పెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.

### నగరంలో తనిఖీలు

# డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

### హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):**



నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ సందర్రేగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడిరచారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే పక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడిరగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.

## అగ్రంపహాడ్‌లో సమ్మక్క సారలమ్మ జాతర

### అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే



**హన్మకొండ, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):**
మినీ మేడారంగా పేరొందిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో సమ్మక్కసారలమ్మ జాతరను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అగ్రంపహాడ్‌లో సమ్మక్కసారలమ్మను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించవద్దని, రహదారికి ఇరువైపులా విద్యుత్తు దీపాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

గురువారం 01 జనవరి 2026 quicktodaynews.com



## ఎలక్ట్రిసిటీ ఎస్ ఇగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సంపత్ రెడ్డి కి సన్మానంతో శుభాకాంక్షలు తెలిపిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు




**జనగామ, డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎస్ ఇ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సంపత్ రెడ్డి కి జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు.నరసింహ చారి, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబాచారీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు అదేవిధంగా మా యొక్క విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ కొరకు ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫోర్త్ కేటగిరి కరెంటును జిల్లాలోని మా యొక్క కార్పెంటర్ షాపులకు ఇచ్చే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు దానికి సానుకూలంగా స్పందించారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్, సుత్తోజు వీరాచారి కాసోజు సంతోష్ ముమ్మాడి గణేష్ బత్తోజు వీరాచారి మందోజు నరసింహ చారి మొదలగువారు పాల్గొన్నారు

## అన్నం సుధాకర్ సేవలు మరువలేనివి



**శ్రీ సత్యసాయి జిల్లా (చెన్నేకొత్తపల్లి), డిసెంబర్ 31, (క్విక్ టుడే న్యూస్) :**

గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు అన్నం సుధాకర్ సేవలు మరువలేనివని వక్తలు కొనియాడారు. మండలంలోని న్యామద్దల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు అన్నం సుధాకర్ పదవీ విరమణ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. సుధాకర్ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది ఉపాధ్యాయ వ ృత్తికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు మున్వర్ బాషా, ప్రసన్న కుమార్, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ నాయక్ , ఉమామహేశ్వర్, అంకె ఉమామహేశ్వర్, శివన్న, రామాంజినేయులు, రామక ృష?, రాము, విశ్వనాథ్, గోపాల్, నరసింహ మూర్తి, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు కోనంకి అశోక్ కుమార్ , శ్రీనివాసులు, రమణారెడ్డి నరోత్తంరెడ్డి , తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు
## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్)**

నూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు %ుె% సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హ ృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమ ృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివ ృద్ధి, సంక్షేమం, సమానత్వం అనే లక్ష్యాలతో మరింత వేగంగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించే విధానాలతో తెలంగాణను అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.నూతన సంవత్సరం ప్రజల ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసే సంవత్సరంగా నిలవాలని, ప్రజలందరి సహకారంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

## బినకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, డిసెంబర్ 31, (క్విక్ టుడే న్యూస్)**

రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో 2025 లో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాదించామని గుర్తు చేశారు.ఈ సంవత్సరం కూడా అదే సూార్తితో అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని పురోభివ ృద్ధి సాధించి ఆదర్శంగా నిలుపుతాం అన్నారు.. గత ఏడాది అంతా సుఖ సంతోషాలతో గడిచినట్లే....ఈ ఏడాది మీ కుటుంబాలు సుఖ శాంతులతో విలసిల్లాలని కోరుతున్నా. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు పెట్టుకోండి. అలక్ష్యాలను అందుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోండి. వచ్చే ఏడాది నాటికి వాటిని మీరు చేరుకునేలా కష్ట పడండి. 2025 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ... 2?0?2?6?లోకి అడుగుపెడుతున్న రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని కోరుతూ...అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు



# మీడియాపై సింగరేణి అధికారుల కక్ష సాధింపు!

## నచ్చినవాళ్లకే ప్రకటనలు, నచ్చనివాళ్లకు శిక్షలా!
## ఆవిరావే దినోత్సవంలో పత్రికలపై వివక్ష పాలన!
## సీనియర్ జర్నలిస్టులకు తలుపులు మూసిన సింగరేణి!
## ఇవ్వని ప్రకటనలను ఇచ్చినట్టుగా చూపిస్తున్నారా?

**పినపాక ఆర్ సీ డిసెంబర్ 31, క్విక్ టు డే న్యూస్..**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో మీడియాపై జరుగుతున్న వ్యవహారం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ప్రజా సంస్థగా గుర్తింపు పొందిన సింగరేణిలో, మీడియా పట్ల అవలంబిస్తున్న వైఖరి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా మారిందన్న విమర్శలు.వెల్లువెత్తుతు న్నాయి. ముఖ్యంగా ఆవిరావే దినోత్సవం




వంటి ప్రతిషా‘త్మక సందర్భలోనే వివక్ష బయటపడటం కలకలం రేపుతోంది. ఏళ్ల తరబడి సింగరేణి కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన సీనియర్ జర్నలిస్టులను పక్కన పెట్టడం, కొందరికి మాత్రమే ప్రకటనలు కేటాయించడం ద్వారా అధికారులు “నచ్చినవాళ్లకే అవకాశం” అన్న విధానాన్ని అమలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది మీడియా వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.కొంతమందికి లక్షల్లో ప్రకటనలు ఇస్తుండగా, మరికొందరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పూర్తిగా పక్కన పెట్టడం తీవ్ర అసమానతకు నిదర్శనమని అంటున్నారు. ఇంకా ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే, కొన్ని పత్రికలకు ప్రకటనలు ఇవ్వక పోయినా ‘ఇచ్చినట్టుగా’ లోపలి రికార్డుల్లో చూపిస్తున్నారన్న ఆరోపణలు బయటకు రావడం. ఇది నిధుల దుర్వినియోగానికి దారి తీసే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మీడియా సంస్థ తప్పిదాలను ప్రశ్నించిన వారిని పక్కన పెట్టడం ద్వారా భయపెట్టే ధోరణి అవలంబిస్తున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఇది మీడియా స్వేఛను కట్టడి చేసే ప్రయత్నంగా భావించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు నిజాలు చేరకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు బలపడుతున్నాయి. సింగరేణి అనేది కేవలం ఒక కంపెనీ కాదు, అది కార్మికుల, ప్రజల సంస్థ. అలాంటి సంస్థలో ఈ తరహా వివక్ష కొనసాగితే సింగరేణి ప్రతిష‘కే మచ్చ పడుతుందని మీడియా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ప్రకటనల పంపిణీలో స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని, అన్ని పత్రికలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ వైఖరిని మార్చుకుని పారదర్శకంగా వ్యవహరించక పోతే, ఈ అంశం పెద్ద ఉద్యమంగా మారే అవకాశముందని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. సింగరేణి ప్రతిష‘ను కాపాడుకోవాలంటే తక్షణమే సమీక్ష చేసి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

## ముదిగుబ్బ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు
# వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి సత్య కుమార్

## గ్రామాలే అభివృద్ధి కేంద్రాలు
## మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యాఖ్యలు...

**శ్రీ సత్యసాయి జిల్లా (ముదిగుబ్బ), డిసెంబర్ 31, (క్విక్ టుడే న్యూస్)**


: ముదిగుబ్బ మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా ప్రారంభించారు. అనారోగ్య కారణాల వల్ల మంత్రి ప్రత్యక్షంగా హాజరు కాలేకపోవడంతో వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ముదిగుబ్బ మండల కేంద్రంలోని

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని, రామస్వామి తండా, గాండ్లవారిపల్లి, అడవిబ్రహ్మణపల్లి తండాల్లో నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లను, రాళ్లానంతపురం నుంచి కొడవండ్లపల్లి వరకు గంగిరెడ్డిపల్లి మీదుగా నిర్మించిన కాజ్‌వే వంతెనను బుధవారం వర్చువల్ విధానంలో రాష్ట్ర వైద్య %ుె% ఆరోగ్య శాఖ మంత్రి ఆయన ఆరంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు వర్చువల్‌గా మాట్లాడుతూ బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్, విలేజ్ హెల్త్ క్లినిక్స్ (హెల్త్ వెల్నెస్ సెంటర్లు), గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు గ్రామ స్వరాజ్యానికి బలమైన పునాది అని తెలిపారు. గ్రామాల్లో ప్రజా ఆరోగ్య సేవలు అందరికీ చేరువ కావాలన్న ప్రధానమంత్రి ఆశయంతో హెల్త్ వెల్నెస్ సెంటర్ కార్యక్రమం ప్రారంభించబడిందని, రాష్ట్రంలో వాటిని విలేజ్ హెల్త్ క్లినిక్లుగా నామకరణం చేశామని చెప్పారు. 2017లో రాష్ట్రానికి దాదాపు 10,000 కేంద్రాలు మంజూరైనా, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కేవలం 3,000 మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. అనేక కేంద్రాలు మధ్యలోనే నిలిచిపోయాయని చెప్పారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల ఆరోగ్యాన్ని ప్రధానంగా తీసుకొని, ప్రతి వ్యక్తికి ఎలక్ట్రానిక్ హెల్త్



రికార్డు రూపొందించే దిశగా వెళు తున్నామన్నారు.

రైతు సేవా కేంద్రాలు రైతులకు విత్తనాలు, ఎరువులు, పంటలపై సలహాలు, ప్రభుత్వ పథకాల సమాచారం ఒకే చోట అందించేలా ఏర్పాటు చేయబడినవని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. అంతే కాకుండా ఈ అభివ ృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, డిఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం, ఆర్డీవో మహేష్, ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్, ఎంపీడీవో శకుంతల, ఎమ్మార్వో నారాయణస్వామి, డిఐఓ సురేష్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్వో చెన్నారెడ్డి, ఇన్చార్జి డిపిఎమ్ఓ నాగేంద్ర నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్ర, వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి, ముదిగుబ్బ టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్ నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, సర్పంచులు లక్ష్మీదేవి, నాగభూషణ, మినీ బాయ్, కుల్లాయప్ప నాయక్, సూర్యనారాయణ, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487
# క్విక్ టుడే QUICK TODAY
గురువారం 01 జనవరి 2026 quicktodaynews.com


## పట్టణంలో కలకలం రేపుతున్న ఆరు నెలల ఆడ గరస్థ్ మృత శిశువు



**మిర్యాలగూడ, డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్)**

మిర్యాలగూడ షాబునగర్లో డ్రైనేజీ పక్కన ఆరు నెలల ఆడ గరస్థ్ మృత శిశు మృతదేహాన్ని గుర్తించిన పారిశుద్ధ కార్మికులు, రెండు నెలల క్రితం విద్యానగర్ సబ్ జైల్ రోడ్డు ఏరియాలో కుక్క నోట్లో ఆడ గరస్థ్ మ ృతదేహం లభ్యమైన విషయం అందరికి తెలిసిందే, తల్లి గరరేలోనే ఆడ శిశువులను హత మారుస్తున్నారంటూ ఆందోళనకు గురవుతున్న స్థానికులు, చోద్యం చూస్తున్న పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, అబార్షన్ చేసే డాక్టర్లను పట్టుకొని సస్పెండ్ చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటే ఇలాంటి ఇక ృత చర్యలకు పాల్పడరు. దయచేసి పోలీసులు దీని మీద ద ృష్టి పెట్టి నేరస్తులను పట్టుకొని, కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాము అని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేటున్నారు.

## యూరియా కష్టాలపై పట్టింపులేని ప్రభుత్వం

### రైతులను ఆదుకోవడంలో సిఎం రేవంత్

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శలు

**నల్లగొండ, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):**

రైతులకు ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శలు గుప్పించారు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు వర?నాతీతమని అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండలంలో పార్టీ స్థానిక నేతలతో కలిసి ఆయన విరీడియాతో మాట్లాడారు. ఈ సందరరేగా సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. పొంకనాల రేవంత్‌రెడ్డి యాప్ పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నడని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ యాప్ వాడటం తెల్వక రైతులు ఇబ్బందులు పడుతున్నరని చెప్పారు. యాప్‌లో ఎకరాకు మూడు బస్తాల యూరియాకు బదులు ఒక బస్తా మాత్రమే ఫీడ్ చేసుకునేలా సెట్ చేశారని ఆరోపించారు. పోనీ ఒక బస్తా అయినా తీసుకుందామని, యాప్‌లో ఫీడ్ చేయించుకుని ఎరువుల దుకాణానికి వెళ్తే.. అక్కడ స్టాక్ లేదని చెబుతున్నారని విమర్శించారు. యాప్‌లో స్టాక్ చూపిస్తున్నదని, స్టోర్‌కు మాత్రం యూరియా రాలేదని ఎరువుల దుకాణదార్లు జవాబిస్తున్నారని భగత్ చెప్పారు. ఈ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంవల్లే రైతులకు ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కారు యాప్‌లను తీసేసి రైతులకు మునుపటిలాగే నేరుగా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బనకచర్లపై అభ్యంరతాలు ఎందుకు?

### వృథా జలాలు వాడుకుంటే తప్పేంటి

### కెసిఆర్ విమర్శలల్లో అర్థం లేదు: గోరంట్ల

**రాజమహేంద్రవరం, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):**

గోదావరిపై దిగువ రాష్ట్రంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకుంటే తప్పేంటని మాజీమంత్రి తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలో విరీడియాతో ఆయన మాట్లాడారు. ఇది వ ృథా జలాలలను వాడుకోవడం తప్ప మరోటి కాదన్నారు. అధికారంలో లేనప్పుడు చంద్రబాబుపై విమర్శలు చేయడం కేసీఆర్‌కు అలవాటన్నారు. ఆయన నాకంటే జూనియర్. కేసీఆర్ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల అవినీతిపై విచారణ జరుగుతోంది. తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలను కేసీఆర్, జగన్ పరిష్కారం కానివ్వలేదని అన్నారు. కలసి నడుద్దామని చెప్పిన వారే ఇప్పుడు కయ్యాలకు కాలుదువ్వుతున్నారని మండిపడ్డారు. వ ృథా జలాల విషయంలో ఎపికే హక్కులు ఉంటాయని అన్నారు. ఇదిలావుంటే ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. అవమానాలు ఎదురైనా కూటమి కొనసాగుతుందని బుచ్చయ్య చౌదరిఅన్నారు. ముందుచూపు గల సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అర్థం చేసుకున్నారని చెప్పారు. సినీ పరిశ్రమకు చెందిన వాళ్లతో ఆయన్ను రెచ్చగొట్టాలని వైకాపా చూస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజలకు ఏవిరీ చేయలేదు. జగన్ నియంత. తెలుగు యూనివర్సిటీ సమస్యను ఇటీవల పరిష్కరించాం. వైకాపా నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ నోరు అదుపులో పెట్టుకోవాలని గతంలోనే చెప్పేవాడిని. నా మాట విననందుకు ఇప్పుడు వాళ్లు ఫలితం అనుభవిస్తున్నారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు.

## ఏపీలో 3 మున్సిపాల్టీల గ్రేడ్‌ల పెంపు

### జాబితాలో కదిరి, తణుకు, కొవ్వూరు

**అమరావతి, డిసెంబర్31 (క్విక్ టుడే న్యూస్):**

రాష్ట్రంలో 3 మున్సిపాల్టీల గ్రేడ్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చింది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. గడచిన రెండేళ్లలో మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని హోదా పెంచారు. గ్రేడ్%--%1లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్ కు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. 2022 నుంచి మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలు సంతృప్తికరంగా ఉండటంతో హోదా పెంచాలని నిర?యించి నోటిఫికేషన్ జారీ చేసింది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్%--%1కు పెంచుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మున్సిపాలిటీకి 2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపు నిర?యం తీసుకున్నారు. హోదాల పెంపు ఇవాళ్టి నుంచే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రేవంత్ పాలనలో మత్స్యకారులకు ప్రోత్సాహం





### రుద్రప్ప చెరువులో చేప పిల్లల్ని వదిలిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ, డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్)**

మండలంలోని రుద్రారం గ్రామంలో, తెలంగాణ మత్స్యశాఖ ఆధ్వర్యంలో, రుద్రప్ప చెరువులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేపపిల్లలను వదలడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మత్స్యకారులను చేపల పెంపకంలో అభివృద్ధి చేసేందుకు, చేప పిల్లల పంపిణీ చేసి వారిని ప్రోత్సహిస్తుందని, మత్స్యకారులకు, చేపల పెంపకం చేసే రైతులకు, ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రారం సర్పంచ్ షేక్ భాను బేగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మత్స్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ, డిసెంబర్ 31 (క్విక్ టుడే న్యూస్)**

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆశలు, ఆశయాలతో ప్రతీ ఒక్కరూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షించారు. నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకుని యువత తమ ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని కోరారు. జీవితం పట్ల సరైన ద ృక్పథం, సంకల్ప బలం ఉంటేనే లక్ష్య సాధనలో సఫలీక ృతులవుతారని ఉదౌటించారు. ఎన్నో అవాంతరాలు, సమస్యలు, వివక్షను ఎదుర్కుంటూ నేడు భారత దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమని స్పష్టం చేశారు. అనతికాలంలో తెలంగాణ రాష్ట్రం అభివ ృద్ధి, సంక్షేమంలో దేశానికి రోల్ మోడల్ గా మారిందని నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేత ృత్వంలో బీఆర్ఎస్ పార్టీ దిన దినాన మరింత బలోపేతం అవుతోందని, బీఆర్ఎస్ పార్టీ వెన్నంటే ఉన్న కార్యకర్తలంతా కొత్త ఏడాదిలో కూడా పార్టీ ప్రతిష్ట కోసం రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని భాస్కర్ రావు ఆకాంక్షించారు.



## బహుజనుల పురాణమే బసవపురాణం: డా. టి. శ్రీరంగ స్వామి

### సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా సోమనాథ కళా పీఠం పురస్కార ప్రదానోత్సవం

### తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడి సాహిత్యానికి విశ్వవ్యాప్త గుర్తింపు

### వీరశైవ సాహిత్యంసామాజిక దృక్పథం గ్రంథాల ఆవిష్కరణ

### సామాన్య భాషలో సమానత్వ సందేశం ఇచ్చిన కవి సోమనాథుడు

### యువతకు ప్రేరణగా సోమనాథుడి తత్వం: వక్తల ప్రశంసలు



**పాలకుర్తి, డిసెంబర్ 31 (క్విక్ టు డే న్యూస్):**

పాల్కురికి సోమనాథుడు రచించిన బసవపురాణం బహుజనుల పురాణమని శ్రీలేఖ సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ టి. శ్రీరంగ స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో సోమనాథ కళా పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన సోమనాథ కళా పీఠం పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన కన్నుల పండువగా జరిగింది.

ఈ సందరరేగా డా. శ్రీరంగ స్వామి మాట్లాడుతూ, 12వ శతాబ్దానికి చెందిన పాల్కురికి సోమనాథుడు తెలంగాణ ఆదికవి, బహుభాషా కోవిదుడని పేర్కొన్నారు. తెలుగు, కన్నడ, సంస్క ృతం, మరాఠీ, తమిళ భాషలలో పాండిత్యం కలిగిన సోమనాథుడు బసవపురాణం, పండితారాధ్య చరిత్ర వంటి గ్రంథాలతో వీరశైవ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేశారని తెలిపారు. గ్రాంధిక భాషకు భిన్నంగా సామాన్యులకు అర్థమయ్యే జనభాషలో రచనలు చేసి తెలుగు సాహిత్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. వర?వ్యవస్థ, ఆచారాలను వ్యతిరేకించి భక్తిమార్గం ద్వారా సమానత్వాన్ని బోధించిన విప్లవ కవిగా సోమనాథుడు నిలిచారని కొనియాడారు. ఈ ప్రాంతంలో సోమనాథుడి స్ఫూర్తితో బహుజన, సామాజిక సమానత్వ ఉద్యమాలు కొనసాగినట్టు గుర్తు చేశారు. అనంతరం సోమనాథ కళా పీఠం పురస్కారాలను ప్రదానం చేశారు. సోమనాథ సాహిత్య పురస్కారం డాక్టర్ దివాకర్ల రాజేశ్వరి, సోమనాథ సామాజిక శోధన పురస్కారం డాక్టర్ పండితా రాధ్యుల సీత, సోమనాథ రంగస్థల పురస్కారం మోహన్ సేనాపతి, పందిళ్ళ శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వఛరేద భాషా సేవా పురస్కారం కోడిహల్లి మురళీమోహన్, వీరమనేని చలపతిరావు సాహిత్య పురస్కారం డాక్టర్ చెన్నమనేని పద్మ, బండారు తమ్మయ్య సాహిత్య పురస్కారం డాక్టర్ దామెర వెంకట సూర్యారావు, డాక్టర్ రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కారం బొడిగె సూర్య ప్రకాష్‌కు, పద్య ప్రవాహ బిరుదును డాక్టర్ కె. బాలస్వామికి అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా డాక్టర్ సత్తెనపల్లి బాబు రచించిన వీరశైవ సాహిత్యం సామాజిక ద ృక్పథం, డాక్టర్ కె. బాలస్వామి రచించిన ఓం నమః శివాయ గ్రంథాలను ఆవిష్కరించారు. హైదరాబాద్‌కు చెందిన కుమారి వైట్ల స్నిషిక, స్థానిక సిద్ధార్థ విద్యాలయ విద్యార్థిని పెందోట శ్రేష్ట కూచిపూడి స్వాగత న ృత్యం, విద్యార్థులు పఠించిన సోమనాథుని పద్యాలు, జానపద న ృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో బసవక ృప పత్రిక సంపాదకుడు ప్రొఫెసర్ ఆవుటి జగదీష్, తెలంగాణ హైకోర్టు న్యాయవాది హేరూర్ విజయకుమార్ దంపతులు, దేవస్థాన ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న, వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు సంకటాల సోమేశ్వర్, పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, దేవస్థానం మాజీ అధ్యక్షుడు ఎ. సోమేశ్వర్ రావు, సోమనాథ కళా పీఠం ఉపాధ్యక్షులు డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సంయుక్త కార్యదర్శులు జక్కుల ఊర్మిళ రవీందర్, మామిండ్ల రమేష్ రాజా, కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

గురువారం 01 జనవరి 2026 quicktodaynews.com



## దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళ అమరిక

**మహబూబాబాద్ రోటరీ క్లబ్ ఔదార్యం.**

**ముఖ్యఅతిథిగా డాక్టర్ లకావత్ వెంకట్.**

**ఆనందం వ్యక్తంచేసిన దివ్యాంగులు.**



**మహబూబాబాద్ డిసెంబర్ 31**

మహబూబాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల కు కృత్రిమ కాళ్ళు అమర్చారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని వికాస్ కాలేజీలో ఏర్పాటు చేసిన, ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి గా మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ఖమ్మం రోటరీ క్లబ్ సెక్రటరీ దొడ్డపనేని సాంబశివరావు, మహబూబాబాద్ రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు మాలె నాగేశ్వరరావు, వద్దుల సురేందర్ రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు, తోర్నాల నగేష్ కుమార్, సెక్రెటరీ జంగాల విజయ్, ట్రెజరర్ శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందరరేగా ముఖ్య అతిధి లు మాట్లాడుతూ మహబూబాబాద్ రోటరీ క్లబ్ చేస్తున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమన్నారు. అమెరికాలోని ఏకం స్వఛరేద సేవా సంస్థ సౌజన్యంతో ఖమ్మం రోటరీ క్లబ్ సహకారంతో ఈక ృత్రిమకాళ్ళు అమర్చడం గొప్ప విషయమన్నారు.తద్వారా దివ్యాంగులు సమాజంలో గుర్తింపు, గౌరవాన్ని పొందుతారని అన్నారు. అలాగే ఒకరి సహాయం లేకుండా ఆత్మగౌరవంతో జీవిస్తారని అన్నారు. 41మంది నిరుపేద దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత రోటరీ క్లబ్ దే అన్నారు. గత పదిహేడేళ్ళు గా మహబూబాబాద్ రోటరీ క్లబ్ అనితరసాధ్యమైన సేవలందించిందని అన్నారు.విద్య, వైద్య, విద్యార్థి, రైతులు, వికలాంగులు లాంటి అన్ని వర్గాలకు మహబూబాబాద్ రోటరీక్లబ్ సేవలందించిస్తోందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్లు బోనగిరి గిరిధర్ గుప్తా, కొడారి నాగేందర్, సాధు మహిపాల్ రెడ్డి, వల్లాల రమేష్, ముల్లంగి మోహన్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్ వనమాల సురేష్, అచ్చ శ్రీనివాస్, ఖమ్మం రోటరీక్లబ్ ట్రెజరర్ నాగేశ్వరరావు,కృత్రిమకాళ్ళ సాంకేతిక నిపుణులు గణపతి రావు, పవన్ కుమార్, లింగరాజు, నగేష్ తో పాటు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలను అణిచివేసే కుట్ర

**సిపిఐ శతవాసికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయండి.**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు.**






**మహబూబాబాద్ డిసెంబర్ 31)**


గత 50 సంవత్సరాలుగా దేశంలో ప్రజా ఉద్యమాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రాల్లో డీజీపీ లకు ఆదేశించడం ప్రజాఉద్యమాల అణచివేతకు సమగ్ర కార్యాచరణ రూపొందించడంలో భాగమే అని స్పష్టమవుతున్నదని, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు, బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని వీర భవనంలోచింతకుంట్ల వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ జిల్లా విస్త ృత కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాసరావు ప్రసంగిస్తూ,ప్రజల ప్రాథమిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ఉద్యమాలపై అణచివేత చర్యలు తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు.దేశభక్తి ముసుగులో బీజేపీ కార్పొరేట్ వర్గాలకు దేశ సంపదను దోచిపెడుతున్నదన్నారు. కోట్ల సంవత్సరాలు చరిత్ర కలిగిన అరావళి పర్వతాలను ఆదాని మైనింగ్ కంపెనీకి బిజెపి ప్రభుత్వం కట్టబెడుతున్నదని విమర్శించారు. ప్రక ృతిని, పర్యావరణాన్ని ద్వంసం చేస్తూ దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్ వర్గాలకు దోచి పెడుతున్న బీజేపీ ప్రభుత్వం చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని,ప్రధాని మోడీ ద ృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు.జనవరి 18న సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఖమ్మం లో నిర్వహించే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు.జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం లౌకికవాదం,ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అనేక త్యాగాలు చేసిందని, ఎంతోమంది అమర వీరులను అందించిన చరిత్ర సిపిఐ దని అన్నారు. దున్ని వాడికి భూమి దక్కాలని, భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐ కి మాత్రమే ఉందన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతా పోరాటాలను ఉధ ృతం చేస్తూ, లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు, ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి,జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్, నల్లు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్ ,చింతకుంట్ల వెంకన్న , వరిపెల్లి వెంకన్న,తండా సందీప్ చొప్పరి శేఖర్ ,బందు మహేందర్, సారిక శ్రీనివాస్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా ,మేక వీరన్న, భానోత్ లింగ్యానాయక్, కొమ్ము నారాయణ ,జలగం ప్రవీణ్ ,ఆబోతు అశోక్ , వంకాయలపాటి చిరంజీవి, చిదిరాల జ్ఞానేశ్వర్, తోట రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పాన్ గల్ పెట్రోల్ బంకులో అక్రమ విక్రయాలు

**నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు**

**చోద్యం చూస్తున్న అధికార ఘనం**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 31**




వనపర్తి జిల్లా పరిధిలోని పాన్ గల్ మండల కేంద్రంలో ఒక పెట్రోల్ బంక్ యజమాని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పెట్రోల్ డీజిల్ విక్రయాలు కొనసాగిస్తున్నాడని విమర్శలు వస్తున్నాయి. మండల కేంద్రం లోని వనపర్తి కి వెళ్లే రహదారి సమీపంలో గత కొంతకాలం నుంచి ఈ విక్రయాలు కొనసాగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం సంబంధిత పెట్రోల్ బంక్ డీలర్లు సంబంధిత గుర్తింపు పొందిన ఆయిల్ కంపెనీలనుంచి డీజిల్ పెట్రోల్ కొనుగోలు చేస్తే సంబంధిత కంపెనీ అధికారులు ట్యాంకర్ల ద్వారా ఇంధనం సరఫరా చేస్తారు కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి సమీపంలోని ఇతర రాష్ట్రాల నుంచి సంబంధిత పెట్రోల్ బంక్ యజమాని నాణ్యతలేని పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేసి నేరుగా ట్యాంకర్ ద్వారా వాహనాలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇంధనం కంపెనీకి సంబంధించిన పెట్రోల్ డీజిల్ సంబంధిత డీలర్లకు ట్యాంకర్ల ద్వారా పెట్రోల్ పంపు లోని అండర్ గ్రౌండ్ ట్యాంకులో నిల్వచేసి ఆ తర్వాత వాహనాలకు పంపిణీ యూనిట్ ద్వారా విక్రయాలు చేయాలి కానీ ఇక్కడ మాత్రం విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. దిగుమతి చేసుకున్న పెట్రోల్ డీజిల్ వివరాలను ఎప్పటికప్పుడు రోజువారి విక్రయాలు రికార్డులో నమోదు చేయవలసి ఉన్నప్పటికీ అది కూడా జరగడంలేదని దీనిపైన సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో చిక్కుకొని చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఎప్పటికప్పుడు పెట్రోల్ బంకుల్లో నాణ్యత పరిమాణాలను తనిఖీ చేయవలసిన పౌరసరఫరాల శాఖ అధికారులు, తూనికల కొలతల శాఖ లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు కన్ను సయ్యల్లో ఈ వ్యాపారం కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత పెట్రోల్ బంక్ యజమానులు ఎప్పటికప్పుడు పెట్రోల్ డీజిల్ అమ్మకాలతో పాటు స్టాక్ వివరాలు అధికారులకు తెలియజేయాలి అంతేకాక ప్రభుత్వానికి పెట్రోల్ డీజిల్ అమ్మకాలపై అమ్మకాల పన్ను వ్యాట్ ఆదాయానికి గండి కొడుతున్నారని కూడా విమర్శలు వస్తున్నాయి. ఒక పక్క ప్రభుత్వానికి ఆదాయాన్ని గండి కొడుతూ మరోపక్క వాహన దారులకు నాణ్యతలేని నకిలీ ఇంధనాన్ని సరఫరా చేస్తున్నారని సత్వర విమర్శలు వస్తున్నాయి. గతంలో వనపర్తి జిల్లాలో అనేక పెట్రోల్ బంకులలో ఈ వ్యవహారం నడిచినా కూడా పట్టించుకునే నాధుడు దిక్కులేదు. గతంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గంలో పెట్రోల్ బంకులు ఈ మోసం జరిగినట్లు అక్రమ విక్రయాలు చేసినట్లు అప్పట్లో అనేక ఆరోపణలు ఉన్నాయి. పొరుగు రాష్ట్రాల నుంచి కరా?టక ఇతర రాష్ట్రాల నుంచి అనధికారికంగా ఇంధనాని కొనుగోలు చేస్తూ దర్జాగా పెట్రోల్ బంకుల్లో ట్యాంకు నుంచి నేరుగా కార్లు, లారీలు, జీపులు, ట్రాక్టర్లు, వివిధ ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాలకు పెట్రోల్ డీజిల్ సరఫరా చేస్తున్నారు. వనపర్తి జిల్లాలో ఎక్కడ చూసినా వివిధ పెట్రోల్ బంకుల్లో ఈ అక్రమ డిజిల్ పెట్రోల్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతున్న కూడా పట్టించుకునే నాధుడు దిక్కులేడు. పెట్రోల్ డీజిల్ తో పాటు పెట్రోల్ బంకుల్లో నాణ్యత లేని నకిలీ ఇంజన్ ఆయిల్ విక్రయాలు దర్జాగా కొనసాగిస్తున్నారు. పెట్రోల్ డీజిల్ సరఫరాల్లో కూడా లీటర్ మీద 200 మిల్లీమీటర్ల డిజిల్ పెట్రోల్ తక్కువ సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాక వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం గ్రామ సమీపంలో కొత్తకోటకు వెళ్లే రహదారిలో ఒక పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ కు బదులు డీజిల్ పోసిన వైనం ఇటీవల జరిగింది. సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు తూనికల కొలతల శాఖ అధికారులు వెంటనే వనపర్తి జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులలో దాడులు నిర్వహించాలని ఈ విషయం పైన సంబంధిత జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. పాన్ గల్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులు జరుగుతున్న మోసాలు అక్రమాల పైన ప్రత్యేక శ్రద్ధ నిఘ పెట్టి శాశ్వతంగా పెట్రోల్ బంకులను సీజ్ చేయాలని అప్పుడే న్యాయం జరుగుతుందని వినియోగదారులు వాహన దారులు అంటున్నారు. సామాన్య ప్రజలతో సైతం పెట్రోల్ డీజిల్ మోసాలకు బలైపోతున్నారని మరోపక్క నకిలీ ఇంజన్ ఆయిల్ అమ్మకాలు జరుగుతున్న కూడా పట్టించుకునే నాధుడు దిక్కులేడు. ఇప్పటికైనా పటిష్టమైన శాశ్వత చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు నిద్రమత్తు మామూళ్ల మత్తు వదిలి ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని ప్రజలు కోరుతున్నారు.

# అంతరిస్తున్న నల్లమల అడవులు


**పల్లె బాట పట్టణం బాట పట్టిన అడవి జంతువులు**

**జనవాసాలకు బయలుదేరిన అడవి జంతువులు**

**పెద్ద పులులు రాకతో ప్రజలు ఆందోళన**

**మహబూబ్ నగండిసెంబర్ 31**





రోజురోజుకు అంతరించిపోతున్న నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి అడవి జంతువులు జనవాసాలకు బయలుదేరడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం అడవులలో జీవిస్తున్న మూగజీవాలతోపాటు అడవి జంతువుల లో అత్యంత ప్రమాదకరమైన భయాందోళన గురిచేస్తున్న పెద్ద పులులు ఏకంగా గ్రామాల వైపు పట్టణ ప్రాంతాల వైపు తరలివస్తున్నాయి. ఇటీవల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తూ అందరిని భయాందోళనలకు గురిచేసింది. ఈ సంఘటన మరువకముందే పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రానికి సమీపంలో ఉన్న రాష్ట్రాల నుంచి అడవుల నుంచి పెద్ద పులులు తెలంగాణలో అడుగుపెడుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గానికి సమీపంలో దట్టమైన నల్లమల్ల అడవులు ఉన్నాయి. ఈ నల్లమల అడవుల నుంచి ఇటీవల సోమశిల, నార్లాపూర్, ముక్కుడిగుండం, మొలచింతలపల్లి, తదితర గ్రామాలకు పెద్దపులి వచ్చినట్లు సంబంధిత రిజర్వు ఫారెస్ట్ అధికారులు గుర్తిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. ఇప్పటికే అనేకసార్లు కొల్లాపూర్ ప్రాంతంలో పెద్ద పులులు సమీప గ్రామాల్లో వైపు తరలివస్తున్నాయి. పెద్ద పులులతోపాటు కోతులు, జింకలు, అడవి దుప్పులు, నెమల్లు, అడవి పందులు, తదితర జంతువులు అడవులలో ఆహారం దొరకక తాగడానికి నీరు లేక పల్లె బాట పట్టణం బాట పడుతున్నాయి. ఈ వ్యవహారం గత కొన్ని రోజుల నుంచి కొనసాగుతుంది. నల్లమల్ల అటవీ ప్రాంతం దుండగుల చేతులలో అడవి స్మగ్లర్ల మూలంగా నల్లమల్ల అడవి రోజురోజుకు అంతరించిపోవడమే కాక ఎక్కడ కూడా తల దాచుకోవడానికి నిలువ నీడ లేక వన్యప్రాణులతో పాటు మూగజీవాలు దిక్కు లేక తిండి లేక తాగడానికి గుక్కెడు నీరు లేక అన్నమో రామచంద్ర అంటూ చెప్పుకోలేక పల్లె పాట పట్టణం బాట పడుతున్నట్లు అధికారులు అంటున్నారు. అడవులను కాపాడవలసిన రిజర్వ్ ఫారెస్ట్ అధికారులు మొక్కుబడిగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగాలు చేస్తూ అడవులలో పర్యవేక్షణ చేయకుండా వంతుకు గంతేస్తూ అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే అడవులు అంతరిస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఎన్నో సంవత్సరాల నుంచి రోజు రోజుకు అడవులు అంతరించి పోవడం తప్ప అభివ ృద్ధి సాధించడం లేదని అడవులలో అనేక రకాల మౌలిక వసతులతో పాటు వివిధ రకాల ఆయుర్వేదిక్ సంబంధించిన చెట్ల దినుసులు దొరుకుతున్న రోజులు కనుమరుగైపోతున్నాయని అందువల్లనే ప్రజలు ఆయుర్వేదానికి దూరమై అనారోగ్యాలకు గురవుతున్నారని కాలం మారుతున్న కొద్ది ప్రజలు మార్కెట్లో అలోపతి, మందులతో అవస్థలు పడుతున్నారని కొంతమంది పూర్వీకులు పెద్దమనుషులు అంటున్నారు. ఒకనాటి నల్లమల అడవులు ఒకనాడు అడవుల్లో లభిస్తున్న దినుసులు దిక్కు లేకుండా పోతున్నాయని గ్రామీణ ప్రాంతాలలో సీనియర్ సిటిజన్ వ ృద్ధులు అంటున్నారు. ముఖ్యంగా నల్లమల అడవి ప్రాంతం నుంచి పెద్ద పులులు బయలుదేరడం పట్ల ప్రజలలో ఆందోళన నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అటవీ శాఖ అధికారులు సంబంధిత నల్లమల అడవులను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని నల్లమల్ల అడవులలో చలి ,వర్షం, ఎండాకాలం తెలవని అభాగ్యులు మూగజీవాలు మూగజీవాలతో పాటు అడవి జంతువులు వన్యప్రాణులు మరోపక్క పర తరాలుగా అడవుల్లో జీవిస్తున్న చెంచులు, గిరిజనులు, కోయా జాతులకు చెందిన ప్రజలు అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఈ రోజుల్లో ప్రస్తుత పరిస్థితుల వల్ల అడవులను వదిలిపెట్టుకొని ఉపాధి కోల్పోయి దిన దినం గడవక అడవి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవి జంతువులతో పాటు అడవుల్లో జీవిస్తున్న చర్చులు గిరిజనులను వెంటనే ప్రభుత్వాలు ఆదుకోవాలని అడవులను అడవుల సంరక్షణను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రవీంద్ర భారతిలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

**- మాదారం సర్పంచ్ మల్లేష్ కు ఘన సన్మానం**



కల్వకుర్తి డిసెంబర్ 31, రాష్ట్ర వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని రవీంద్ర భారతిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగ హక్కుల సంఘం నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించిన నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామానికి చెందిన చిక్కంద్ర మల్లేష్ ను ఈ సందరరేగా శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com
గురువారం 01 జనవరి 2026




## శివాజీని అందుకే ఆపలేదు: నవదీప్

'దండోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ చేసిన కామెంట్స్ చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఆయన మాట్లాడేసమయంలో నవదీప్ కూడా స్టేజ్‌పై ఉన్నారు. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా చిత్రబృందం విద్యార్థులతో చిట్‌చాట్ నిర్వహించింది. 'శివాజీ మాట్లాడుతున్నప్పుడు మీరెందుకు ఆపలేదు' అనే ప్రశ్నకు నవదీప్ సమాధానమిచ్చారు. ఎవరైనా వేదికపై మాట్లాడేసమయంలో ఆపడం భావ్యం కాదన్నారు. శివాజీ చాలా సీనియర్ అని చెప్పారు.



## టాక్సిస్ మూవీలో గంగగా నయనతార

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో నయనతార లుక్‌ను టీమ్ రిలీజ్ చేసింది. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకొని పవర్‌ఫుల్ లుక్స్‌తో నయన్ కనిపించారు. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లు ఉన్నట్లు మొదటినుంచి వార్తలు వస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ చిత్రబృందం ముగ్గురు హీరోయిన్ల లుక్‌లను వరుసగా విడుదల చేసింది. కియారా అద్వాణీ నదియా పాత్రలో కనిపించనుండగా హ్యుమా ఖురేషీ ఎలిజబెత్ పాత్రలో అలరించ నున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెర కెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.



## ప్రభాస్ పెళ్లి మారునాడే నా పెళ్లి

### నవీన్ పోలిశెట్టి సరదా కామెంట్స్

టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి మరోసారి తన హ్యూమర్‌తో ప్రేక్షకులను నవ్వించారు. సంక్రాంతికి విడుదల కానున్న తన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన 'పెళ్లి రిసెప్షన్' ఈవెంట్‌లో మీడియా ప్రశ్నలకు చమత్కారంగా సమాధానాలు ఇచ్చారు. పెళ్లి గురించి ఎప్పటి నుంచో వస్తున్న వార్తలను ఎప్పుడు నిజం చేస్తారు? అని అడగగా.. ప్రభాస్ ఏ రోజైతే పెళ్లి చేసుకుంటారో, ఆ మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు నేను పెళ్లి చేసుకుంటా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్ అక్కడున్న వారిని నవ్వుల్లో ముంచెత్తడమే కాకుండా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పటివరకు వివాహం చేసుకోలేదు. ఎప్పటికప్పుడు తన పెళ్లి ప్రస్తావన వాయిదా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ పెళ్లి ఇప్పట్లో జరిగే అవకాశాలు లేవని ఇన్‌డైరెక్ట్‌గా చెప్పిన నవీన్, ఇకపై తనను కూడా పెళ్లి ప్రశ్నలతో ఇబ్బంది పెట్టొద్దన్న సందేశం ఇచ్చినట్టయ్యింది. అంతేకాదు ప్రభాస్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పిన నవీన్.. ప్రభాస్ అన్న స్విగ్గీలో ఆర్డర్ పెడితే ఓటీపీ నాకు వస్తుంది అంటూ మరో సరదా వ్యాఖ్య చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. తనకు కాబోయే జీవిత భాగస్వామి గురించి మాట్లాడుతూ.. తనను ఎక్కువ ప్రశ్నలు అడగకూడదని, ఆమె కోసం తానే మారిపోతానని తెలిపారు.ఇక సంక్రాంతి బాక్సాఫీస్ పోటీపై స్పందించిన నవీన్ పోలిశెట్టి, మెగాస్టార్ చిరంజీవి చిత్రంతో పాటు తన సినిమా విడుదలవుతున్నా ఎలాంటి భయం లేదన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి స్టార్‌గా ఎదగడానికి చిరంజీవి ఎంతోమందికి స్ఫూర్తి అని ప్రశంసించారు. చిరంజీవి నటించిన 'మన శంకర్ వరప్రసాద్ గారు' సినిమాను చూసేందుకు వచ్చే ప్రేక్షకులు తమ సినిమా 'అనగనగా ఒక రాజు' కూ వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 14న విడుదలకు సిద్ధంగా ఉండగా, నవీన్ కామెంట్స్‌తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ప్రచారంలో భాగంగా 'అనగనగా ఒక రాజు పెళ్లి రిసెప్షన్' పేరుతో ఈవెంట్ నిర్వహించారు. అందులో నవీన్ పొలిశెట్టి సందడి చేశారు. మీడియా అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానమిచ్చారు.



## నువ్వు నాకు నచ్చావ్.. నేడు రీరిలీజ్

'కొన్ని సినిమాలు డబ్బులు... మరికొన్ని సినిమాలు పేరునీ తీసుకొస్తాయి. గౌరవం మాత్రం చాలా కొన్ని సినిమాలే తీసుకొస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్' అలాంటి ఓ ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకొచ్చిన సినిమా అన్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. ఆయన రచయితగా, విజయ్ భాస్కర్.కె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. వెంకటేశ్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మాత. ఈ చిత్రం జనవరి 1న రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకల ముందుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ ఈ సినిమా విడుదలై పాతికేళ్లయింది. ఇప్పటికీ 'నువ్వు నాకు నచ్చావ్' నిర్మాత అంటే నన్ను చూసే విధానం వేరుగా ఉంటుంది. ఈ సినిమా రూపొందడానికీ, ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం వెంకటేశ్. నటుడిగా ఎంతో అద్భుతంగా చేశారు. ఇతర నటులు, దర్శకుడు విజయ్‌భాస్కర్, రచయిత త్రివిక్రమ్, సంగీత దర్శకుడు కోటి... ప్రతి ఒక్కరి అత్యుత్తమ పనితీరు ఇందులో కనిపిస్తుంది. అందుకే ఈ సినిమా ఇప్పటికీ అలా నిలిచిపోయింది. ఇప్పటిలా అప్పుడు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఇతరత్రా దేశాల్లో విడుదల చేయలేదు. ఇప్పుడు మాత్రం అన్ని ప్రాంతాల్లోని ప్రేక్షకులూ చూసి ఆస్వాదించేలా భారీస్థాయిలో విడుదలకు సిద్ధం చేశాం' అన్నారు.త్రివిక్రమ్ మాట్లాడుతూ ఈ సినిమా క్రెడిట్ అంతా కథానాయకుడు వెంకటేశ్‌కే దక్కుతుంది. కథ చెప్పిన వెంటనే ఆయన చేస్తానని ముందుకొచ్చారు. అందరి జీవితాల్లో భాగమైన ఓ సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులంతా కలిసి ఓటీటీ, టీవీ మాధ్యమాల్లో చూశారు. సామూహిక అనుభవం కోసం అందరూ కలిసి మరోసారి థియేటర్లలో చూస్తారు' అన్నారు.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com